**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.09.2018.**

## ఉయ్యూరు రూరల్ పోలీస్‌స్టేషన్ మరియు సర్కిల్ కార్యలయాలకు స్థలాన్ని ఇచ్చిన దాతలను పోలీస్ కమీషనర్ గారు అభినందన

ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామానికి చెందిన సజ్జా వెంకటేశ్వరరావు మరియు తన సోదరుడు సజ్జా పవన్ కుమార్ గారు వారి తండ్రి సజ్జా రామారావు గారి జ్ఞాపకార్థం ఉయ్యూరు పట్టణాన్ని ఆనుకుని ఉన్న గండిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని 28 సెంట్ల స్థలాన్ని ఉయ్యూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు మరియు ఉయ్యూరు సర్కిల్ కార్యలయం నిమిత్తం పోలీసు డిపార్టమెంట్‌కు రిజిష్టరు చేసి దానికి సంబందించిన పత్రాలను పోలీస్ కమీషనర్ గారికి అందించడం జరిగింది.

ఈ సంర్భంగా ఈ రోజు ది.12.09.2018వ తేది విజయవాడ పోలీస్ కమీషనర్ గారి కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలసి సదరు స్థలానికి సంబందిచిన పత్రాలను పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారికి అందించగా, పోలీస్ కమీషనర్ గారు సజ్జా వెంకటేశ్వరరావు మరియు తన సోదరుడు సజ్జా పవన్ కుమార్‌లను అభినందించి సత్కరించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ లా అండ్ ఆర్డర్-1 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, ఈస్ట్ జోన్ ఏ.సి.పి శ్రీ వి.విజయభాస్కర్, ఉయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.సత్యానందం, ఉయ్యూరు రూరల్ ఎస్.ఐ శ్రీ రామారావు గారు స్థల దాతలు పాల్గొన్నారు.

--xx--